
ఆర్టీసీక్రాస్‌రోడ్డులోని లక్ష్మీగణపతి దేవాలయంలో పూజలు నిర్వహించిన ఎంపీ డా.లక్ష్మణ్


శాస్త్రీనగర్‌లో భారీ విఘ్నేశ్వరుడికి పూజలు చేసిన ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ నేత జైసింహ తదితరులు


బాపూజీనగర్‌లోని గణనాథునికి పూజలు చేసిన కార్పొరేటర్ సుప్రియా నవీన్‌గౌడ్, నాయకులు


శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం చేస్తున్న కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీ, నాయకులు


కాచిగూడ చప్పల్‌బజార్‌లో అన్నదానం చేస్తున్న కార్పొరేటర్ కన్నె ఉమాదేవి, బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్, సాయిబాబా తదితరులు

గణేషుడికి ప్రత్యేక పూజలు

ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లోని వినాయక మండపాల్లోని గణేశ్ విగ్రహాలకు భక్తిశ్రద్ధలతో భక్తులు పూజలు చేస్తున్నారు. 9వ రోజైన గురువారం కూడా వేడుకలను వైభవంగా నిర్వహించారు. శాస్త్రీనగర్‌లో, చిక్కడపల్లిలోని జవహర్‌నగర్‌లో వినాయక విగ్రహానికి ఎమ్మెల్యే ముఠా గోపాల్ పూజలు చేశారు. శాంతినగర్‌లో గణపతికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ముషీరాబాద్‌లో, నాగమయ్య కుంటలో, ఆర్టీసీక్రాస్‌రోడ్ లక్ష్మీగణపతికి ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ ప్రత్యేక పూజలు చేశారు. కవాడిగూడ, చిక్కడపల్లి, ముషీరాబాద్, గోల్నాక, బర్కత్‌పుర, రాంనగర్, నల్లకుంట, అంబర్‌పేట, కాచిగూడ, బర్కత్‌పుర ప్రాంతాల్లో వినాయక విగ్రహాలకు భక్తులు, మండపాల నిర్వాహకులు, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ తదితర పార్టీల నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. మండపాల వద్ద అన్నదానకార్యక్రమాలను నిర్వహించారు. త్యాగరాయ గానసభలోని గణపతి మండపంలో నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా ఆహారవితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ లక్ష్మీగణపతి దేవాలయంలో స్వామివారికి సకలసుగంధ ద్రవ్యపూజను ఘనంగా నిర్వహించారు. కళాధర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన గణనాథునికి సామూహిక మహాహారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా 108 రకాల ప్రసాదాలను స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు.

- ముషీరాబాద్/ అంబర్‌పేట నియోజకవర్గాల జోన్‌బృందం, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి)


బాపూజీ నగర్‌లో గణనాథునికి పూజలు చేసిన మాజీ కార్పొరేటర్ ఎడ్ల భాగ్యలక్ష్మి హరిబాబు యాదవ్ కుటుంబసభ్యులు


ఎన్టీఆర్ స్టేడియంలో గణేష్ నిమజ్జనం


వివేక్‌నగర్‌లో పూజలు చేస్తున్న నాయకులు


తులసీరాంనగర్‌లోని గణేష్ మండపాన్ని సందర్శించిన కారొపరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్ దంపతులు


కళాధర్ నగర్‌లో సామూహిక మంగళహారతులు ఇస్తున్న కార్పొరేటర్ సుప్రియ, బీజేపీ నాయకులు




గగన్‌మహల్‌లోని గణనాథుడి వద్ద బీజేపీ కవాడిగూడ డివిజన్ అధ్యక్షుడు సలంద్రి దిలీప్‌యాదవ్, నిర్వాహకులు


ముంబైలోని లాల్‌బాగ్ గణేష్ విగ్రహాన్ని దర్శించుకున్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్, టీపీసీసీ ప్రధానకార్యదర్శి నాగభూషణం, ఉపాధ్యక్షుడు కైలాష్, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణగౌడ్ తదితరులు


గోల్నాక శాంతినగర్‌లోని గణనాథుని వద్ద ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, బీఆర్ఎస్ నాయకులు భూపతి లక్ష్మణ్, రెడపాక రాము, ఎ.సురేష్‌గౌడ్, రంగుల వేణు, భూపతిరామ్, ఎం.రాజేష్, కె.సతీష్ తదితరులు

రామాలయం వీధిలోని గణనాథునికి పూజలు చేస్తున్న ముషీరాబాద్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు డి.శివముదిరాజ్, డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, నిర్వాహకులు నర్సింగ్‌రావు


కమలానగర్‌లోని గణనాథుడికి పూజలు నిర్వహించిన మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మావెంకటేష్, స్థానికులు


ఉదయ్‌నగర్ కాలనీలోని గణపతి పూజలో బీజేవైఎం ముషీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ గడ్డం నవీన్, నిర్వాహకులు


నారాయణగూడలో వినాయకుడి విగ్రహం వద్ద పూజలు నిర్వహిస్తున్న జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్‌లీడర్ రాంబాబు


ముషీరాబాద్‌లో గణనాథునికి పూజలు చేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు తదితరులు


భోలక్‌పూర్ హౌస్ వద్ద భారీ గణనాథునికి పూజలు చేసిన బీఆర్ఎస్ యువ నేత ముఠా జైసింహ తదితరులు


తిలక్‌నగర్‌లో లడ్డూను రూ.45 వేలకు దక్కించుకున్న దంపతులకు ప్రదానం చేస్తున్న మాజీ కార్పొరేటర్ రమేష్


ఆర్టీసీక్రాస్‌రోడ్‌లో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నేత బీఎన్ శ్రీనివాస్‌యాదవ్


జవహర్‌నగర్ వెల్ఫేర్ యూత్ అసోసియేషన్ గణేశ్ మండపంలో చిక్కడపల్లి ఏసీపీ రమేష్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ రాజునాయక్, డీఐ శంకర్, ఎస్ఐలు అభిలాష్, మౌనిక, నాగరాజు, గాంధీనగర్ బీజేపీ, బీఆర్ఎస్ అధ్యక్షులు నవీన్‌కుమార్, రాకేశ్‌కుమార్


హరినగర్‌లో అన్నదానం ప్రారంభిస్తున్న యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి అరవింద్‌కుమార్‌యాదవ్ తదితరులు


ముషీరాబాద్ బాపూజీనగర్‌లోని గణనాథునికి పూజలు చేసిన బీఆర్ఎస్ నాయకులు

మంచినీటి సమస్యను పరిష్కరించాలి

ముషీరాబాద్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్ డివిజన్ పఠాన్‌బస్తీలో లోప్రెషర్, కలుషితనీటి సరఫరా సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ డిమాండ్ చేశారు. గురువారం బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు జావిద్‌ఖాన్ ఆధ్వర్యంలో పఠాన్‌బస్తీలోని ప్రధాన మసీదు వద్ద ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యపై ముఠా జైసింహకు ఫిర్యాదు చేశారు. దీంతో జలమండలి సెక్షన్‌మేనేజర్ సురేష్ కుమార్‌తో కలిసి పఠాన్‌బస్తీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎక్కడైతే మంచినీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయో ఆ వీధిలో కొత్త పైప్‌లైన్‌లు వేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా నరేందర్

రాంనగర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఆజామాబాద్‌లోని కార్మిక విద్యాకేంద్రం డ్రాయింగ్ టీచర్ లోలకపూరి నరేందర్ ఎంపికయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఆయన పేరును ప్రభుత్వం ప్రకటించింది. ఈ సందర్భంగా ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ తనను రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తాను 1995లో మలక్‌పేటలోని బీకేబీ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా చేరానని, ఆజామాబాద్‌లోని కార్మిక విద్యాకేంద్రంలో 2016 నుంచి డ్రాయింగ్ టీచర్‌గా పనిచేస్తున్నాని తెలిపారు.


లోలకపూరి నరేందర్


పోలీస్ బాయిస్ ప్రభుత్వపాఠశాల విద్యార్థులతో ప్రధానోపాధ్యాయులు మహేష్ తదితరులు

అంబర్‌పేటలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

అంబర్‌పేట, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం అంబర్‌పేటలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. పోలీస్ బాయిస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించారు. మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా సీపీఎల్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుశీలమ్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


సీపీఎల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో ప్రధానోపాధ్యాయురాలు సుశీలమ్మ తదితరులు

అంబర్‌పేట నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

నల్లకుంట, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): అంబర్‌పేట నియోజకవర్గం సమగ్రాభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు కృషిచేస్తున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పేర్కొన్నారు. ముఖ్యంగా బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లో కోటి రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. గురువారం డివిజన్‌లోని బతుకమ్మకుంటలో రూ.48 లక్షల వ్యయంతో నూతన సీసీరోడ్డు, సీబీఐ కాలనీలో రూ.6 లక్షల వ్యయంతో మంచినీటి పైప్‌లైన్, పార్కు సుందరీకరణ కోసం రూ.44 లక్షలతో నిర్మాణ పనులను కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్‌లోని కాలనీలు, బస్తీలలో మంచినీరు, డ్రైనేజీ పైప్‌లైన్ల ఆధునికీకరణ వ్యవస్థ, పార్కుల సుందరీకరణ, రోడ్డు నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలను దశలవారీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి జనరల్ మేనేజర్ శ్రీధర్, అసిస్టెంట్ మేనేజర్ మజీద్, జీహెచ్ఎంసీ ఏఎంవోహెచ్ డాక్టర్ హేమలత, ఏఈ ప్రశాంత్, బీఆర్ఎస్ బాగ్‌అంబర్‌పేట డివిజన్ ధ్యక్షుడు సీహెచ్.చంద్రమోహన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ పద్మావెంకటరెడ్డి తదితరులు

ఉపాధ్యాయులకు స్ఫూర్తి సర్వేపల్లి రాధాకృష్ణన్


పురస్కారం బహూకరిస్తున్న నాగమారుతిశర్మ

చిక్కడపల్లి, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): పండితునిగా ఆదర్శవంత ఆచార్య స్థాయి నుంచి దేశరాష్ట్రపతిగా ఉన్నత పదవికి చేరుకున్న సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయులకు స్ఫూర్తిప్రదాత అని సీబీఐ న్యాయస్థానం విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ నాగమారుతిశర్మ అన్నారు. త్యాగరాయ గానసభ ఆధ్వర్యంలో గురువారం ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపరలో భాగంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆచార్యులు, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమనేత డా.ఆయాచితం శ్రీధర్‌కు పురస్కారం ప్రదానం గానసభ అధ్యక్షుడు కళాజనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జస్టిస్ నాగమారుతిశర్మ పురస్కారం బహూకరించి మాట్లాడారు. ఆయాచితం శ్రీధర్ తెలంగాణ సాహిత్య చైతన్యమూర్తి అని ప్రశంసించారు. రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడిగా ఆయన పదవీ కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాల్లో మౌలిక వసతులను పోటీపరీక్షలకు సిద్ధం అయ్యే విద్యార్థులకు తగిన గ్రంథాలను అందుబాటులో ఉంచేందుకు చేసినకృషి చిరస్మరణీయం అన్నారు. పురస్కార గ్రహీత శ్రీధర్ మాట్లాడుతూ రాధాకృష్ణన్ పేరిట అవార్డ్‌ను నాగమారుతిశర్మ నుంచి అందుకోవడంతో జన్మసార్థకం అయిందన్నారు.

జీఎస్టీ తగ్గింపు పేదలు, రైతులకు పెద్ద ఊరట

బర్కత్‌పుర, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం తాజాగా తీసుకున్న జీఎస్టీ తగ్గింపు నిర్ణయం దేశవ్యాప్తంగా పేదలు, రైతులు, మధ్యతరగతి కుటుంబాలకు గొప్ప ఊరట అని బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్‌రెడ్డి తెలిపారు. గురువారం బర్కత్‌పురలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నూనె, పేస్టు, సబ్బు, షాంపూ, బేబీ డైపర్స్ వంటి వాటిపై జీఎస్టీని 18శాతం నుంచి కేవలం 5 శాతంకు తగ్గించడం ద్వారా సామాన్య కుటుంబాల ఖర్చులు తగ్గనున్నాయని అన్నారు.

నగరానికి వచ్చిన యూపీ విద్యాశాఖ మంత్రి

నల్లకుంట, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ న్యూఢిల్లీ తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించే పలు కార్యక్రమాలకు ఉత్తరప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి కపిల్‌దేవ్ అగర్వాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నగర శివారులోని ఉప్పల శ్రీనివాస్‌గుప్తా కార్యాలయంలో యూపీ విద్యాశాఖ మంత్రి కపిల్‌దేవ్ అగర్వాల్‌ను ఉప్పల శ్రీనివాస్ గుప్తా, ఐవీఎఫ్ తెలంగాణ శాఖ ఉపాధ్యక్షుడు డాక్టర్ నీలా శ్రీధర్ శాలువాకప్పి ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పబ్బ చంద్రశేఖర్, కటకం శ్రీనివాస్, చింతల రజనీకాంత్, నరేష్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ స్లాబ్ రేట్ల క్రమబద్ధీకరణ వల్ల ప్రజలకు మేలు

రాంనగర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ స్లాబ్ రేట్ల క్రమబద్ధీకరణ వల్ల పేద, మధ్యతరగతి ప్రజలకు మేలు జరుగుతుందని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు పి.సాయిబాబా పేర్కొన్నారు. గురువారం పార్టీ నగర కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీఎస్టీపై కేంద్రం నిర్ణయాన్ని టీడీపీ స్వాగతిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నల్లెల కిషోర్, పి.బాల్‌రాజ్‌గౌడ్, సి.ప్రకాష్, నల్లెల నాగు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం నిర్ణయంతో అన్ని వర్గాలకు లాభం

రాంనగర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): జీఎస్టీ స్లాబ్‌లు 12, 28 శాతాలను తొలగిస్తూ 5, 18 శాతాలను కొనసాగిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని ముషీరాబాద్ రిటైల్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు కౌండిన్యప్రసాద్ పేర్కొన్నారు. గురువారం రాంనగర్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జీఎస్టీలో సంస్కరణలు తీసుకొచ్చి ఈ నెల 22 నుంచి నూతన జీఎస్టీని అమలు చేయాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ ప్రకటించడం దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందన్నారు.

వేంకటేశ్వరాలయం ఈవోగా రామాంజనేయులు

చిక్కడపల్లి, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): చిక్కడపల్లిలోని వేంకటేశ్వర స్వామి ఆలయం ఈవోగా కె.రామాంజనేయులు నియమితులయ్యారు. గురువారం సాయంత్రం ఆయన చార్జ్ తీసుకున్నారు. ఈవోగా ఉన్న అన్నపూర్ణ రిటైర్ కావడంతో రామాంజనేయులుకు దేవాదాయశాఖ కమిషనర్ బాధ్యతలు అప్పగించారు. ఆయన గతంలో ఈ దేవాలయం ఈవోగా పనిచేశారు.

అండర్- 14 ఖోఖోలో మొదటి బహుమతి

నల్లకుంట, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన 69వ స్కూల్ గేమ్స్‌లో హోలీమరీ హైస్కూల్ సైఫాబాద్ విద్యార్థులు అండర్- 14 ఖోఖో విభాగంలో మొదటి బహుమతి సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ మీనా కోచ్లు వర్ష, దివ్య, శ్రీను, శ్రీకాంత్ పేర్కొన్నారు. గురువారం హైదర్‌గూడలో వారు మాట్లాడుతూ టీచర్స్ డే సందర్భంగా అండర్ - 14 ఖోఖో విభాగంలో విజేతలైన విద్యార్థులను సత్కరించామని తెలిపారు.

కబడ్డీలో విద్యార్థులకు ప్రథమ బహుమతి

అంబర్‌పేట, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): హిమాయత్‌నగర్ జోన్ పరిధిలో పాఠశాల విద్యార్థుల కోసం నిర్వహించిన క్రీడాపోటీల్లో అంబర్‌పేట ప్రేమ్‌నగర్‌కు చెందిన రిషీ విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించారు. 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కాచిగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన కబడ్డీ ఫైనల్ పోటీల్లో విద్యార్థులు ఆజంపుర ప్రభుత్వ పాఠశాల విద్యార్థులపై విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు గిరి తదితరులు పాల్గొన్నారు.

వసతిగృహాల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

చిక్కడపల్లి, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): మహేంద్రహిల్స్ రవికాలనీలోని ప్రభుత్వ బాలల బీసీ వసతిగృహాల్లో ఖాళీల భర్తీకి విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంక్షేమ అధికారులు షబానా, మౌనిక తెలిపారు. ముషీరాబాద్, బల్కంపేట ప్రాంతాల ప్రభుత్వ వసతి గృహాలు ఇక్కడ ఒకే భవనంలో ఉండడంతో 100 సీట్లకు పైగా ఖాళీలు ఉన్నాయని తెలిపారు.

నేడు ఐకాన్ ప్రదానం

చిక్కడపల్లి, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): శిఖరం ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం త్యాగరాయ గానసభలో భారత ఐకాన్ పురస్కారాల ప్రదాన సభ జరుగుతుందని ఆ సంస్థ అధినేత జి.కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా గాయని, ప్రముఖ వ్యాపారవేత్త పీవీ.లక్ష్మి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయిని డా.కోదాటి అరుణను ఎంపిక చేశామన్నారు. వీరికి కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి పురస్కారాలు బహూకరిస్తారన్నారు.